విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శనివారం 10 ఆగస్టు 2024 8 పేజీలు

క్విట్ కార్పొరేట్స్

- దేశ సంపదను కొల్లగొడుతున్న కార్పొరేట్ కంపెనీలను తరిమికొట్టండి
- వ్యవసాయ రంగాన్ని కాపాడండి
- డబ్ల్యూటీఓ ఒప్పందాలను రద్దు చేయండి
- రైతు సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్

ఏలూరులో

రాజమహేంద్రవరంలో

భీమవరంలో

విశాలాంధ్ర - ఏలూరు/ భీమవరం/రాజమహేంద్రవరం : దేశ సంపదను కొల్లగొడుతున్న, వ్యవసాయ రంగాన్ని కబళిస్తున్న కార్పొరేట్ కంపెనీలను దేశం నుండి తరిమికొట్టాలని,కేంద్ర మోడీ ప్రభుత్వ కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలను నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరు, భీమవరం, రాజమహేంద్రవరంలో నిరసన తెలిపారు. ఏలూరు విజయ విహార్ సెంటర్ లోని రిలయన్స్ షాపింగ్ మాల్ వద్ద శుక్రవారం రైతు సంఘాల సమన్వయ కమిటీ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలోపెద్ద ఎత్తున నిరసన నిర్వహించారు. కార్పొరేట్స్ క్విట్ ఇండియా అంటూ రైతులు, కార్మికులు నినదించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి (స్ఫూర్తి భవనం) డేగా ప్రభాకర్, బికేఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు,రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె భాషా,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి (అన్నే భవనం)కె. శ్రీనివాస్,కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, ఐఎఫ్‌టియు నాయకులు గడసాల రాంబాబు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు బి. సోమయ్య తదితరులు మాట్లాడారు.దేశ స్వాతంత్ర్యం కోసం 1942 ఆగస్టు 9న జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ సంపదను లూటీ చేస్తున్న కార్పొరేట్ కంపెనీలను దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల అనుకూల విధానాలు అనుసరిస్తూ వ్యవసాయ రంగాన్ని,ప్రభుత్వ రంగ సంస్థలను, అటవీ సంపదను, ప్రకృతి వనరులను అంబానీ,అదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో కార్పొరేట్ కంపెనీల పన్ను రాయితీ ఇవ్వడమే కాకుండా గడిచిన పది సంవత్సరాల కాలంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ల రుణాలు మాఫీ చేశారని చెప్పారు. ఉపాధి హామీ నిధులు కోత పెట్టడం,జాబ్ కార్డులు తగ్గించడం గ్రామీణ పేదల ఉపాధి దెబ్బతీయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, రైతు సంఘం ఏలూరు జిల్లా కార్యదర్శి రాయంకుల లక్ష్మణరావు, ఏ అప్పలరాజు, కడుపు కన్నయ్య, కే కృష్ణమాచార్యులు, పోటేలు పెంటయ్య, భజంత్రీ శ్రీనివాసరావు, యలగాడ శివకుమార్,

▶మిగతా 2లో..

విద్యతోనే గిరిజనులకు ఉజ్వల భవిష్యత్తు

- గిరిజనుల కోసం ప్రతి నెల 1న ప్రత్యేక ఫిర్యాదుల పరిష్కార వేదిక
- కలెక్టర్ కె. వెట్రిసెల్వి

విశాలాంధ్ర- కోటరామచంద్రాపురం: విద్య ద్వారానే గిరిజనుల భవిష్యత్తు మారుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. బుట్టాయిగూడెం మండలం కోటరామచంద్రా పురంలోని సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ వైటిసి సెంటర్లో నిర్వహించిన అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ సంబరాలు అంబరాన్నం టాయి. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కలెక్టర్, వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ గిరిజన మహిళలతో ఉత్సాహంగా ధింసా నృత్యంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లా డుతూ విద్య అభివృద్ధికి పునాది అని, తాను ఒక సాధారణ కుటుంబం నుండి వచ్చానని, విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి ఉన్నత విద్యను లక్ష్యంగా చేసుకుని ఐ.ఏ.ఎస్., సాధించాన న్నారు. విద్య ప్రాధాన్యతను గుర్తించి ప్రతీ ఒక్క తల్లితండ్రులు తమ పిల్లలు ఉన్నత విద్య అభ్యసించేలా

▶మిగతా 2లో..

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణాలలో మెరుగైన ప్రగతి కనిపించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ చదలవాడ నాగరాణి గృహ నిర్మాణ శాఖ ఇంజ నీరింగ్ అధికారులతో గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నిర్మాణాలలో వేగంగా పుంజుకోవాలన్నారు.ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత లేదని, ఇసుక కారణంగా నిర్మాణాలు

▶మిగతా 2లో..

డీఎస్పీగా దేవకుమార్ బాధ్యతలు

విశాలాంధ్ర - కొవ్వూరు: నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమాజంలో అసాంఘిక కార్యక్రమాలను నియంత్రిస్తూ, ప్రజలతో మమేకమై కలిసి పనిచేస్తూ చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని కొవ్వూరు డీఎస్పీ జి. దేవకుమార్ అన్నారు. కొవ్వూరు పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో కొవ్వూరు డిఎస్పీగా జి.దేవకుమార్ శు క్రవారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గంజాయి మత్తు పదార్థాల అక్రమ రవాణా నివారణ పై ఉక్కు పాదం మోపామని తెలిపారు. ప్రజలు పోలీసు వారికి సహకరించాలని, సమాజంలో జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలు, చట్ట వ్యతిరేక కార్యక్రమాల గురించి పోలీస్ వారికి తగిన సమాచారాన్ని అందించి, నేరాలను నివారించడంలో పోలీస్ వారికి సహకరించాలని కోరారు. కొవ్వూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె విజయబాబు, కొవ్వూరు రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ కె శ్రీహరి, తాళ్లపూడి సబ్ ఇన్స్పెక్టర్ టి. రామకృష్ణ, నున్న సాయి తదితరులు డి.ఎస్.పి దేవకుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు

న్యూడ్ ఫొటోలు మార్ఫింగ్

నెల్లూరు వాసి అరెస్ట్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : సామాజిక మాధ్యమాల్లో పెడుతున్న మహిళల ఫోటో లను డౌన్లోడ్ చేసుకొని వాటిని మార్ఫింగ్ చేసి న్యూడ్ ఫోటోలుగా మార్చి డబ్బులు డిమాండ్ చేస్తున్న నిందితుడిని ఏలూరు రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఏలూరులోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో సిఐ రాజశేఖర్, రూరల్ ఎస్సై రాజారెడ్డితో కలిసి వివరాలు వెల్లడించారు. ఏలూరు మండలం చాటపర్రు గ్రామంలో నివాసం ఉంటున్న ఫిర్యాది సునామి దివ్య తన ఫోన్లో తన కుమార్తె ఫోటోను ప్రొఫైల్ ఫోటోగా పెట్టుకోగా వాటిని నెల్లూరు జిల్లా సంగం మండలం బెండదిబ్బ గ్రామానికి చెందిన షేక్ షకీర్ అనే వ్యక్తి ఆ ఫోటో లను డౌన్లోడ్ చేసి న్యూడ్ ఫోటోలతో మార్ఫింగ్ చేసి వాటిని

▶మిగతా 2లో..

ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవికి

ఆళ్ల నాని రాజీనామా

వైసీపీ నేతల్లో సర్వత్రా చర్చ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఏలూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవికి మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని రాజీనామా చేశారు. ఈ మేరకు శుక్రవారం వైసీపీ అధినేత వైఎస్. జగన్మోహన్ రెడ్డికి తన రాజీనామా పంపించారు. వైసీపీ ఆవిర్భావం నుండి కూడా ఆళ్ల నాని పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. జగన్ అనుచరుల్లో ఆళ్ల నానికి

▶మిగతా 2లో..

క్యాన్సర్‌కు ఉచిత స్కానింగ్ ఆగస్టు 15 నుండి

విశాలాంధ్ర - గణపవరం: ప్రజలు క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవాలని గణపవరం మండలం పిప్పర పీహెచ్ సీ డాక్టర్ ఎన్ సంతోష్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సును గ్రామ సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఎంపీ అసోసియేషన్ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఏఆర్‌కె పరమేశ్వర్లు, గ్రామ సర్పంచ్ కోట నాగేశ్వరరావు, ఎంపిటిసి జంపన రమేష్ రాజు, ఆరోగ్య సహాయకులు నామాల రాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు కోట సత్యనారాయణ, సిహెచ్ సిల్వర్ స్టార్ రాజు, పి. సత్య నారాయణ, నడింపల్లి రంగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై దృష్టి

విశాలాంధ్ర - ముదినేపల్లి : పారిశుద్ధ్యం , తాగునీటి సరఫరాపై ప్రజా ప్రతినిధులు, కార్యదర్శులు ప్రత్యేక దృష్టిని సారించాలని ఈఓపిఆర్డి దూలం లక్ష్మీనారాయణ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం కార్యదర్శులు, గ్రామ ప్రజాప్రతినిధులు పారిశుధ్యం పరిరక్షణ, ఈగలు, దోమలు నివారణ, గ్రామాలలో మురుగు నీటిని తరలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య సమస్యలపై వైద్య ఆరోగ్యశాఖ తమ కార్యాచరణ సత్వరం చేపట్టాలన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా, వీధిలైట్ల నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బయ్యనగూడెంలో డ్రైడే

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం బయ్యనగూడెం పీహెచ్సీ పరిధిలో వైద్యాధికారులు, సిబ్బంది నిర్వ హించారు. బయ్యనగూడెం సచివాలయం-2 పరిధిలో ఆరోగ్య విస్తరణాధికారి ఎల్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ దోమల నిర్మూలనకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సంవత్సరంలో ఎక్కువగా వర్షాకాలంలోనే వ్యాధులు ప్రబల డానికి కారణాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

12 నుంచి సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణ

విశాలాంధ్ర - ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలోని గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు ఈ నెల 12 నుంచి 14 వరకు మండల పరిషత్ కార్యాలయం హాలులో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణా తరగతులు జరుగుతాయని ఎంపీడీవో డి ఎల్ ఎస్ శర్మ శుక్రవారం తెలిపారు. ఈ శిక్షణ తరగతు లకు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఎంపీడీవో శర్మ కోరారు.

నెల్లూరు వాసి అరెస్టు

(1వ పేజీ తరువాయి)

తిరిగి ఫిర్యాదుకు పెట్టి డబ్బుల కోసం వేధిస్తుండడంతో దివ్య ఈ నెల రెండో తేదీన ఏలూరు రూరల్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ రాజారెడ్డి సైబర్ క్రైమ్ సహాయంతో నిందితుడు షకీర్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరుచగా రిమాండ్ విధించినట్లు సిఐ రాజశేఖర్ తెలిపారు.

నిందితుడు షకీర్ గతంలో ఇదేవిధంగా సుమారు 20 మంది మహిళల ఫోటోలు డౌన్లోడ్ చేసి వాటిని దేవుడు ఫోటోలతో మార్ఫింగ్ చేసి వారి వద్ద నుండి కూడా బెదిరింపులకు పాల్పడి సొమ్ములు డిమాండ్ చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

ఆళ్ల రాజీనామా

(1వ పేజీ తరువాయి)

కూడా ప్రధాన గుర్తింపు ఉంది. 2004 వ సంవత్సరంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏలూరు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆళ్ల నాని వైయస్సార్ హయాంలో కీలక పాత్ర పోషించారు. అనంతరం 2009లో వైసీపీ స్థాపించిన దగ్గర నుండి జగన్ వెంట నడిచారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ ఎదురొడ్డి మూడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా గెలుపొందిన రికార్డు సొంతం చేసుకున్నారు. ఈ తరుణంలో ఎవరు ఊహించని విధంగా ఆళ్ల నాని ఏలూరు జిల్లా అధ్యక్ష పదవికి, ఏలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పదవికి రాజీనామా చేస్తూ జగన్‌కు లేఖ పంపడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి నేతలే కీలకం.

ఇటీవల కాలంలో వైసీపీలో వరుస రాజీనామాలు ఆ పార్టీలో కలవరం రేపుతున్నాయి. గత కొద్ది రజుల క్రితం ఏలూరు నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, ఏలూరు రూరల్ మండల అధ్యక్షుడు మంచం మైబాబులు సైతం తమ పదవులకు రాజీనామా చేయగా తాజాగా ఏలూరు జిల్లా అధ్యక్ష పదవికి ఆళ్ల నాని రాజీనామా వైసీపీ నేతల్లో విస్మయానికి గురిచేసింది.

వేగవంతం చేయాలి

(1వ పేజీ తరువాయి)

జరగడం లేదనే సమస్య ఉత్పన్నం కాకూడ దన్నారు. ఇప్పటికే జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్టు తెలిపారు. ఏదైనా సమస్య ఉంటే వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించు కోవాలన్నారు. ఎస్సీ,ఎస్టి లబ్ధిదారుల గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. మండల అభివృద్ధి అధికారులు, మండల తహసీల్దార్లు గృహ నిర్మాణాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కాలనీలో అంతర్గత రోడ్లను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి పిడి పి.పిచ్చయ్య, నరసాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వి రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా

(1వ పేజీ తరువాయి)

బళ్ళ కనకదుర్గారావు, సిపిఎం నగర కార్యదర్శి పి.కిషోర్, కూచిపూడి నాగేశ్వర్రావు, సిహెచ్ గిరి, సిహెచ్ కుమార్, డి.పెద్దబ్బాయి, డి.యుగంధర్, ఎన్.శ్రీను, బి.జగన్నాథం, ప్రసాదు, కె.కఅప్పారావు, జి రమణ, వి. గౌరీ, కె. రామారావు, వి. శ్రీనివాసరావు, కొమ్మన సాంబశివరావు, పి సుబ్రహ్మణ్య శర్మ, ఎస్ వి సుబ్బారావు, టి సత్యనారాయణ, యోహాను రాజు, గంటి శ్రీనివాస్ రావు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో : మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలపై మరో స్వాతంత్ర పోరాటానికి క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజలు సిద్ధపడాలని కోరుతూ ఏఐటీయూసీ, సీఐటీయూస, ఏఐకెఎస్ ఆధ్వర్యంలో హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కే రాంబాబు మాట్లాడుతూ 10 ఏళ్ల కాలంలో మోడీ అనుసరించిన కార్పొరేట్ అనుకూల విధానాలు భారతదేశంలో పేదరికాన్ని పెంచిందని, నిరుద్యోగం పెద్దఎత్తున పెరిగిందని, అసమాన తలు విపరీతంగా పెరిగి ప్రజల ఆదాయాలు పడిపోయాయని, రైతుల ఆత్మహత్యలు రెట్టింప య్యాయని విమర్శిం చారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లు రద్దుచేసి, కనీస వేతనం 26వేలు చెల్లించాలని, రైతాంగ పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేసి రైతుల ఆత్మహత్యలు నివారిం చాలని, నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు తగ్గించి, పెట్రోల్, డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తీసుకురావా లని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలలో 18 లక్షల ఖాళీ పోస్టులను తక్షణం భర్తీచేసి, నిరుద్యోగులకు ఉపాధి కల్పిం చాలని, విశాఖ ఉక్కు ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు.

భీమవరంలో : క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులను పారదోలాలని క్విట్ కార్పొరేట్ నినాదం మోడీ పీఠాన్ని కదిలించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు పిలుపునిచ్చారు. దేశ వ్యాప్త క్విట్ కార్పొరేట్ పిలుపులో భాగంగా శుక్రవారం భీమవరంలో కిసాన్ సంయుక్త మోర్చ, కార్మిక సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో రైతు, కార్మిక సంఘాల నాయకులు సిఐటియు కార్యాలయం నుంచి పట్టణంలో ర్యాలీ నిర్వహించి, ప్రకాశం చౌక్ లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కోనాల భీమారావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు జెఎన్వి గోపాలన్ మాట్లాడుతూ దేశాన్ని పాలించమని అధికారం ఇస్తే నరేంద్ర మోడీ కార్పొరేట్లకు దేశాన్ని తాకట్టు పెడుతున్నారని, దీనివల్ల కార్మిక, కర్షక, శ్రామిక ప్రజలు ఉపాధి లేక, గిట్టుబాటు ధర లేక, కనీస వేతనాలు లేక, ధరలు భరించలేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని దుయ్యబట్టారు.

అదాని, అంబానీ లాంటి కార్పొరేట్ వర్గాలకు 20లక్షల కోట్ల బకాయిలు రద్దు చేయడం దారుణమని విమర్శించారు. ఎ.పి.రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జక్కం శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెప్పినప్పటికీ తన పాలనలో ఎలాంటి మార్పు లేకపోవడం దారుణమని అన్నారు. అనం తరం క్విట్ ఇండియా స్థూపం వద్ద అమర వీరులకు నివాళులు అర్పించారు. కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కలిశెట్టి వెంకట్రావు, ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిలారి మల్లేశ్వర రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం . సీతారామ్ ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మల్లుల శ్రీనివాసరావు, తిరుమాని కామేశ్వరరావు, సనపల శ్రీనివాసరావు, శ్రామిక మహిళ నాయకురాలు డి. కళ్యాణి, సిఐటియు నాయకులు ఎం. ఆంజనేయులు, ఎం.వైకుంఠ రావు, గొర్ల రామకృష్ణ , ఇంజేటి శ్రీనివాస్, త్రిమూర్తులు, సిహెచ్ వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నాయకపోడులకు ఐటిడిఏ ద్వారా అన్ని సౌకర్యాలు అందించాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం : నాయకపోడు కులస్తులకు ఐటిడిఎ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలు అందించాలని ఆదివాసి నాయక పోడు కమిటీ జిల్లా అధ్యక్షులు నారం రాజా, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అప్పిరెడ్డి రాము, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిన లక్ష్మీనారాయణ లు అన్నారు. మండలంలోని కొల్లివారిగూడెంలో శుక్రవారం ఆదివాసి నాయకపోడు కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారం రాజా చేతులమీదుగా ఆదివాసి జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొమురం భీం, మద్ది రాంచందర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకపోడు కమిటీ జిల్లా సెక్రటరీ కేసర వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు సోమిన బుచ్చిరాజు, బేతం హనుమంతరావు, పెద్దలు రెడ్డి శ్రీనివాసరావు, ఎన్. బాలరాజు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్లకు భవనాన్ని కేటాయించండి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యక్రమాల నిర్వహణకు తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరుప యోగంగా ఉన్న భవనాన్ని కేటా యించాలని సీనియర్ సిటిజన్స్ సంఘ నాయకులు కోరారు. శు క్రవారం శాసన సభ్యులుగా అధిక మెజారిటీతో ఎన్నికైనందుకు శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను అభినందించారు. ఆంధ్రప్రదేశ్ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు స్థానిక అధ్యక్షులు సభ్యులు అందరూ కలిసి చిరు సత్కారం చేసారు. ఆంధ్రప్రదేశ్ సీనియర్ సంఘ సంక్షేమ రాష్ట్ర అధ్యక్షులు వెంపరాల నారా యణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంపరాల నారాయణ మూర్తి, పట్టణ తాలూకా అధ్యక్షులు కె.బాలకృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అద్దాల సత్యనారాయణ, కె.చిట్టివెంకయ్య, గౌరవ అధ్యక్షులు వి.కె.వీరారావు తదితరులు పాల్గొన్నారు.

ఉజ్వల భవిష్యత్తు

(1వ పేజీ తరువాయి)

ప్రోత్సహించాలన్నారు. ప్రతీ నెల 1వ తేదీన ఒక గిరిజన మండలంలో ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలు నిర్వహిస్తామని, గిరిజనుల భూ సమస్యలు, రైతులు, వివిధ సమస్యల తెలుసుకునేందుకు వివిధ శాఖలకు చెందిన

అధికారులందరూ మీ వద్దకు వస్తారని, వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారన్నారు. శాసనసభ్యులు చిర్రి బాలరాజు మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాలలో గిరిజన ప్రాంతా లను కనీవినీ ఎరుగనిరీతిలో అభివృద్ధి చేస్తానన్నారు. జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఐటిడిఎ పిఓ జి. శ్రీను కుమార్, జంగారెడ్డిగూడెం ఆర్డీవో కే.అద్దయ్య, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, డిపిఓ తూతిక శ్రీనివాసు విశ్వనాథ్, గిరిజన సంక్షేమ డిడి నాయుడు, ఆదివాసి జేఏసీ అధ్యక్షులు ముడియం శ్రీనివాసరావు, సర్పంచ్ బొజ్జియ్య ప్రతినిధులు, ఆదివాసి పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు చిర్రి బాలరాజు జిల్లా కలెక్టర్‌ను దుశ్శాలువా, మెమెంటోతో సత్కరించారు. గిరిజన మండలాల్లో ఉత్తమ సేవలందించిన సిబ్బందిని కలెక్టర్ సన్మానించారు.

రెండో విడత కౌన్సెలింగ్‌లో 134 మందికి ప్రవేశాలు

విశాలాంధ్ర- నూజివీడు టౌన్ : ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలకు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి రెండవ విడత జనరల్ కౌన్సిలింగ్ అధికారులు శుక్రవారం నిర్వహించారు . నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్‌కు కలిపి 238 మంది విద్యార్థులను కౌన్సిలింగ్ కు పిలువగా వచ్చిన వారిలో 134 మందికి ప్రవేశాలు కల్పించారు. ఆర్కే వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌కు కలిపి 518 మందిని పిలువగా 310 మంది ప్రవేశాలు పొందారు. మిగిలిన సీట్లకు త్వరలో మూడవ దశ కౌన్సిలింగ్ ప్రారంభిస్తామని అడ్మిషన్స్ కన్వీనర్ ఆచార్య అమరేంద్ర కుమార్ తెలియజేశారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

విశాలాంధ్ర-వీరవాసరం: నేటి యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వీరవాసరం ఎస్ఐ వి.రమేష్ తెలిపారు. మండలంలోని రాయకుదురు జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రధానోపాధ్యాయులు కానుకొలను శ్రీనివాసరావు అధ్యక్షతన ఫ్రెండ్లీ పోలీసు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిరోజు యూనిఫామ్ ధరించి రావాలని, సెల్ ఫోను ఉపయోగించి బెట్టింగ్ గేమ్స్ ఆడరాదని, ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రాం లలో వ్యక్తిగత వివరాలు, ఫోటోలు తెలియని వారితో షేర్ చేయవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మోటార్ సైకిల్ నడపరాదని, యువత మద్యం, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లను గమనించి ఈ విషయాలను తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేసి తగు రక్షణ పొందాలని తెలిపారు. అనంతరం ఎస్ఐ రమేష్‌ను ప్రధానోపాధ్యాయులు సిబ్బంది సత్కరించారు. కార్యక్రమంలో వీరవల్లి నాగేశ్వరరావు, పి.గురుమూర్తి, కాయల వీరాస్వామి, అంగర వేణు, కె.వి.డి.ప్రసాద్, తులసీ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండలంలోని కన్నాపురం గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ఐ మణిదివ్య శుక్రవారం తెలిపారు.

కన్నాపురం గ్రామానికి చెందిన గ్రంధి శ్రీనివాస్ నివాసానికి సమీపంలో ఉన్న గొడౌన్‌లో పిడిఎస్ బియ్యం నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించామన్నారు. నలభై క్వింటాళ్లు అక్రమంగా నిల్వ చేసి ఉంచిన బియ్యం గుర్తించినట్లు పేర్కొన్నారు. పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుబాబు, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దారు టి. శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.

రైతులకు, కార్మికులకు ద్రోహం చేస్తున్న బీజేపీ

విశాలాంధ్ర-కామవరపుకోట: కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రైతులకు, కార్మికులకు ద్రోహం చేస్తున్నదని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు విమర్శించారు. శుక్రవారం కామవరపుకోట సెంటర్లో కొత్తూరు ముఠా వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద కార్పొరేట్ క్విట్ ఇండియా నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ సందర్భంగా టీవీఎస్ రాజు మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలో ఉంటే కార్పొరేట్ శక్తులకు ప్రతిరోజు పండగే అన్నారు. గత పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం చావు తప్పి కన్నులొట్టపోయినట్టుగా తిరిగి మళ్లీ అధికార పగ్గాలు చేపట్టిందన్నారు. బిజెపి ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో పాత విధానాలే కొనసాగిస్తూ కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కంకిపాటి బుచ్చిబాబు, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు చలమాల శ్రీనివాసరావు, టి రాములమ్మ, ఎఐటియుసి నాయకులు బివి రాఘవులు, కోతటి వెంకటేశ్వరరావు, మారం సత్యనారా యణ, నల్లమోతుల అప్పన్న, సోమయ్య, పిల్లి ప్రసాద్ , ముఠావర్కర్ సీనియర్ నాయకులు కోటిగంటి సోమరాజు, జల్లి దుర్గారావు, భీమయ్య, నల్లమోతుల కృష్ణ, రైతు ప్రతినిధి యనం శెట్టి సూర్యారావు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో మాతృ, శిశు మరణాలు నివారించాలి

కలెక్టర్ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: జిల్లాలో మాతృ, శిశు మరణాలు ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదని, నిరంతర వైద్య పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వైద్యాధికారులను ఆదేశించారు.

శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో మాతృ, శిశు మరణాలపై కలెక్టర్ చదలవాడ నాగరాణి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ కేసును డాక్టర్లే పర్యవేక్షించాలని ఆదేశించారు. హైరిస్క్ కేసులు పై అతి జాగ్రత్తగా వైద్యాధికారులే చూడాలని ఎఎన్ఎం, సూపర్ వైజర్లపై పెట్టకూడదన్నారు. వైద్యాధికారులే ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సుఖవంతంగా ప్రసవం అయ్యే వరకు వైద్యుల పర్యవేక్షణ తప్పనిసరి అన్నారు. డాక్టర్లు 24 గంటలు సర్వీసు అందించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా ఆమె సమీక్షించారు. హై రిస్క్ కేసులు వేరే ఆసుపత్రులకు రిఫర్ చేస్తే సంబంధిత వైద్యాధికారి పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. మరణాలకు గల కారణాలను సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మాతృ, శిశు మరణాలు పునరావృత్తం కాకుండా చూడాలని ఆదేశిం చారు. జిల్లాలో ఈ సంవత్సరం జూలై నెల ఆఖరి వరకు రెండు మాతృ మరణాలు, ఆరు శిశు మరణాలు నమోదైనట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు డిఎంహెచ్వో డాక్టర్ డి.మహేశ్వరరావు, జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుధా లక్ష్మి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ సూర్యనారాయణ, భీమవరం ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి కళ్యాణి, అనేస్తేసియోలాజి డాక్టర్ స్వర్ణకుమారి, నరసాపురం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ వరప్రసాద్, ఎఫ్ ఓ జి ఎస్ ఐ ప్రతినిధి డాక్టర్ ఐ.లక్ష్మి, పెడిస్ట్రియన్ పెడిస్ట్రిసియన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఐసిడిఎస్ ఈవో, ఆయా మండలాల వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో కూరగాయల సాగు

విశాలాంధ్ర- వీరవాసరం: ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రతి ఒక్కరూ కూరగాయల పంటలు పండించాలని ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇన్‌చార్జి యం.స్వామి అన్నారు. మండలంలోని కొనితివాడలో ప్రకృతి వ్యవసాయ కార్యకర్త టి.సతీష్ కుమారి ఖాళీ స్థలంలో ఈవీఎం (ఎవెరీ వీక్ మనీ మోడల్) కూరగాయల సాగు చేయడం, పలు రకాల కూరగాయల విత్తనాలు, మొక్కలు పెట్టడం జరిగిందని తెలిపారు.

ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ఇంటి పైన ఖాళీ స్థలంలో, టెర్రస్ గార్డెన్స్ పేరుతో కూరగాయలు సాగు చేస్తూ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే కూరగాయలు తినడం వల్ల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ పి.దేవీ నాగరాజు, ఐసిఆర్పీలు సతీష్ కుమారి, బి. శ్రీనివాస్, మురళి కుమారి, వరలక్ష్మి, కే.నాగరాజు, సర్వేశ్వరరావు, నవీన్ కుమార్, రైతులు, ఎస్.ఎస్.జి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రెండున్నర దశాబ్దాల తర్వాత అధిక వర్షాలు

విశాలాంధ్ర-లింగపాలెం: మెట్టప్రాంతమైన లింగపాలెం మండలంలో రెండున్నర దశాబ్దాల అనంతరం ఈ ఏడాది ఖరీఫ్‌లో అధిక వర్షాలు పడ్డాయి. జులైలో అధిక వర్షపాతం నమోదైంది. జులైలో సాధారణ వర్షపాతం 254మీ.మీ వర్షం పడాల్సి ఉండగా దాదాపు 420మీ.మీ వర్షం పడింది. ఆ నెలలో ఐదు రోజులు మినహా 26 రోజులు పాటు వర్షం పడుతూనే ఉంది.

26,27 తేదీల్లో 24 గంటల్లో పది దుక్కుల వర్షం పడింది. గత 25 ఏళ్లుగా ఇంతటి వర్షాలు ఈవిడాదే పడ్డాయి. ఆగస్టులో239మీ.మీ వర్షం పడాల్సి ఉండగా ఇప్పటికే 226మీ.మీ వర్షం పడింది. ఇంకా ఈ నెల పూర్తవటానికి 15 రోజులు పైగా సమయం ఉంది. అధిక వర్షాల వల్ల మెట్ట ప్రాంతమైన ఈ మండలంలో 3 నుంచి 4 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు అంటున్నారు. మండలంలో ఉన్న 90 చెరువులకు అలుగులు పడ్డాయి. ఈ ఏడాది చెరువులలో పూర్తిస్థాయిలో నీరు నిల్వ ఉండటం, భూగర్భ జలాలు పెరగటం వల్ల సాగునీటికి ఇబ్బంది ఉండదని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షాల వల్ల రైతన్నలకు పలు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఒకే రోజు అధిక వర్షం పడటంతో వరద నీరు వల్ల కళ్యాణంపాడులోని వరి పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. మిర్చి నార్లు పోసేందుకు, విత్తనపు పత్తితోటలు వేయటానికి వాతావరణం అనుకూలించక పోవడంతో ఈ పంటలు వేసే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. సీడ్ పత్తి జూలైలోనే వేయాల్సి ఉంది. అధిక వర్షాల వల్ల పత్తి తోటలు వేయటానికి వీలు లేని పరిస్థితి ఏర్పడింది. మిర్చినారులు పోసేందుకు పరిస్థితులు అనుకూలించగా మిర్చి తోటలు వేసే రైతులంతా అనుకూలమైన వాతావరణం కోసం ఎదురుచూస్తున్నారు. మొత్తం మీద అధిక వర్షాలు ఊరట నిచ్చాయని రైతులు అంటున్నారు.

తెగుళ్లు సోకకుండా పంటలను కాపాడాలి

విశాలాంధ్ర-లింగపాలెం: యడవల్లిలో పొలంబడి కార్యక్ర మాన్ని నిర్వహించారు.

మండల వ్యవసాయశాఖ అధికారి మురళీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరి పంటలో తెగుళ్ళ ఆశించకుండా జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు. అధిక వర్షాల వల్ల అనేక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వీటి నుంచి పంటను కాపాడటానికి వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని కోరారు. పంటను నష్టపరిచే పురుగులు ఆశించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.

గణపవరం తహశీల్దార్‌గా అప్పారావు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం తహశీల్దారుగా వై కె వి అప్పారావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.

ఆయన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి అర్బన్ నుండి గణపవరంకు బదిలీపై వచ్చారు. ఆయనకు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. తహసీల్దార్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజా సమస్యలపై సమాచారం అందించాలని ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. పిజిఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. డిప్యూటీ తహశీల్దార్లు ఎం.సన్యాసిరావు, పోతురాజు, ఆర్ఐ కొండేటి గోపికృష్ణ, విఆర్ఓలు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గ్రామాల ప్రజలంతా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొయ్యలగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారిని ఎస్తేరు రాణి పేర్కొన్నారు. పరింపూడి గ్రామపంచాయతీలో తారకరామా నగర్ లో శుక్రవారం" ఫ్రైడే డ్రై డే "కార్యక్రమాన్ని నిర్వహించారు. తారక రామా నగర్ లో ఉన్న పలు వీధులలో దోమల మందు పిచికారి చేయించారు. ఈ సందర్భంగా ఎస్తేరు రాణి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తద్వారా వ్యాధులు ప్రబలకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముప్పిడి. విజయ కుమారి, వార్డ్ మెంబర్ పూలపల్లి రవికుమార్, సిహెచ్ఓ.నాగమణి, ఎస్.యు. ఓ. రోజా రాణి, ఏఎస్. మంగారావు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

అంతరాల అంతానికి సంపద పునః పంపిణీయే మార్గం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం : సమాజంలో పెరిగి పోతున్న వివిధ రకాల అంతరాలను, వివక్షలను తొలగించడానికి సంపద పునః పంపిణీ ఒక్కటే మార్గమని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమ సుందర్ స్పష్టం చేశారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా కేంద్ర కార్మిక సంఘాలు రైతు సంఘాల పిలుపుమేరకు ఏఐటీయూసీ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో "క్విట్ కార్పొరేట్ - సంపద పునః పంపిణీ సదస్సు" జరిగింది. సిపాయిపేట భవననిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సదస్సుకు డి.సోమసుందర్ అధ్యక్షత వహించారు. డి.సోమసుందర్ మాట్లాడుతూ అలనాడు దేశం నుండి తెల్లదొరలను తరిమిగొట్టడానికి క్విట్ ఇండియా ఉద్యమం ఉవ్వెత్తున జరిగిందని , నేడు దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా "క్విట్ కార్పొరేట్ " ఉద్యమం మొదలయ్యిందని అన్నారు. శ్రమజీవుల కష్టంతోనే సంపదసృష్టి జరుగుతోందని, జాతీయ సంపద పెరుగుదలలో, జిడిపి వృద్ధిలో శ్రమజీవుల పాత్ర కీలకమని సోమసుందర్ గుర్తు చేశారు. జాతి సంపదను దోచుకుని అక్రమంగా కూడబెట్టుకుంటున్న బడా కార్పొరేట్ కంపెనీల ఆదాయాల నుండి శ్రమజీవులకు వాటా దక్కాలని, అందుకు సంపద పునః పంపిణీ జరిగి తీరాలని అన్నారు. ఏఐటియుసి ఏరియా కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల లాభాలు పెరుగు తున్నా దేశంలో కార్మికుల స్థితిగతులు దిగజారుతున్నాయని అన్నారు. కార్పొరేట్ పన్నును పెంచి తద్వారా వచ్చిన సొమ్ముతో భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు వంటి సంస్థలను పటిష్టం చేయవచ్చని, అసంఘటిత కార్మికు లకు కూడా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికుల రెక్కలకష్టంతోనే సంపద సృష్టి అవుతోందని అందులో కార్మికులకు న్యాయమైన వాటా దక్కాలని అన్నారు. కార్యక్రమంలో భవననిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, కార్య నిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, భవననిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, ఏరియా కోశాధికారి కోడే సాయిబాలాజీ, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు, ఏఐటియుసి ఏరియా నాయ కులు మందలపర్తి హరీష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మి నారాయణ, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కే.ముత్యం, కాటమరాజు, నాగరాజు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పేదల సమస్యలపై పోరాడిన బత్తుల

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఏలూరు జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు బత్తుల వెంకటేశ్వరావు మృతి పార్టీకి తీరని లోటు అని, సిపిఐ మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో బత్తుల సంతాప సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జమ్మి శ్రీనివాసరావు మాట్లాడుతూ బత్తుల వెంకటేశ్వరరావు పేదల సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి,నూజివీడు ప్రాంతంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఉమ్మడి కృష్ణా జిల్లాలో అఖిలభారత యువజన సమైక్యలో పనిచేసి ప్రస్తుతం ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేసి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారని తెలిపారు. పార్టీ ఉద్యమాలలో జైలు జీవితం కూడా గడిపారన్నారు. ఆయన మృతికి సమావేశం కొద్ది నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయక కార్యదర్శి తాడిగడప ఆంజ నేయరాజు, పట్టణ కార్యదర్శి షేక్ బాజీ, వెలగల నాని, ఎస్.గిరి, మట్ట రామకృష్ణ, అయినపర్తి మహేష్, రాంబాబు పాల్గొన్నారు.

బత్తుల మృతి ప్రజా సంఘాలకు తీరని లోటు

విశాలాంధ్ర - చింతలపూడి : భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల వెంకటేశ్వరరావు మృతి పార్టీ ప్రజా సంఘాలకు తీరని లోటని సీపీఐ సీనియర్ నాయకులు వసంతరావు అన్నారు. వెంకటేశ్వరరావు మృతికి సీపీఐ చింతలపూడి మండల కమిటీ తరపున సంతాపాన్ని వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ యువజన సమైక్య కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించి నూజివీడు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి స్థాయికి ఎదిగారని తెలిపారు. నూజివీడు ప్రాంతంలో పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంలో ఆయన కీలక భూమిక పోషించారన్నారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు పుల్లూరు సోమశేఖర ఆచార్యులు, తుర్లపాటి బాబు, మండల కమిటీ సభ్యులు దంత కృష్ణ, ఎస్కే మస్తాన్, గంధం అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర -భీమవరంటౌన్ : గర్భిణీలు పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ కె. సుబ్బలక్ష్మి అన్నారు.

శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో తల్లి పాల వారోత్సవాల ముగింపులో భాగంగా శుక్రవారం ప్రభుత్వాసు పత్రిలో గర్భిణీలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భం దాల్చిన మూడు నెలల నుంచి 9 నెలల వరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పోషక విలువలైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. తల్లిపాలలో సంపూర్ణమైన పోషకాలు ఉన్నాయని, డబ్బా పాలు మంచిది కాదని, గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సిపిఐ నాయకులు మల్లుల సీతారాం ప్రసాద్, బిజెపి నాయకులు అరసవల్లి సుబ్రమణ్యం, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దాతలను సమీకరించి గర్భిణీ లకు పౌష్టికాహారం అందించడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దాతలు లయన్స్ సీనియర్ నాయకులు కంతేటి వెంకటరాజు తల్లి స్వర్గీయ సత్యవతమ్మ పేరిట 66 మంది గర్భిణీలకు రొట్టెలు, కోడి గుడ్లు, ఆకుకూరలు, పండ్లు సంపూర్ణంగా అందించామని, ప్రతి శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు సిబ్బంది, ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర-కుక్కునూరు : మండలంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం ఘనంగా నిర్వహించారు. కుక్కునూరు, బరపటి నగర్‌లో గిరిజన సంఘం నాయకుడు వర్షా పాపారావు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి మాట్లాడారు. కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీల హక్కులపై పాలకవర్గాలు దాడులు చేస్తున్నారని విమర్శించారు. అడవుల్లో ఉన్న ఖనిజ సహజ సంపదలను దోచుకునేందుకు మణిపూర్‌లో జరిగిన మారణ హోమం వంటి ఘటనలు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఆదివాసీల హక్కులు,చట్టాలను కాలరాసేందుకే నూతన అటవీ సంరక్షణ చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి ఆదివాసీల అభివృద్ధికి ప్రత్యేక చట్టాలకు రూప కల్పన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొన్నె లక్ష్మయ్య, కురాకుల బాబూరావు, గిరిజన సంఘం నాయకులు సోడే, నగేష్, రాము,మారయ్య పాల్గొన్నారు.

వేలేరుపాడులో: ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భూదేవి పేట నుండి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అక్కడ రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ జెండా ఆవిష్కరించారు.ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు

అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు గిరిజన సాంప్రదాయాలు, భవిష్యత్తు ప్రణాళిక తదితర విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీవిఎస్ జిల్లా కార్యదర్శి కారం దారయ్య, ఏ టి ఏ డివిజన్ అధ్యక్షులు ఇర్పా సూర్యచంద్రం, ఏపీ ఏజీఎస్ జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్, ఊకె ముత్యాలరావు, రాంబాబు, తాట్యూరు గొమ్ము సర్పంచ్ కట్టి ఉదయ్, నాయకులు పాయం రమేష్, వీరబాబు, సోడే సీతారామయ్య, రమేష్, బాలు, పొట్ల మోహన్, కారం వెంకటరమణ, మడకం సునీత, రజిని, శివకుమారి, అంజలి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బిల్లులను ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-చింతలపూడి: కేంద్ర ప్రభుత్వం వ్యవసాయంపై వినాశకర వ్యవసాయ బిల్లులు ఉపసంహరించుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. శుక్రవారం ఫైర్ స్టేషన్ సెంటర్‌లో రైతులు నిరసన తెలిపి అనంతరం తహసీల్దారుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ మాట్లాడుతూ వ్యవసాయాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ నల్ల చట్టాలు కార్పొరేట్లకు ఉపయోగ పడేవిధంగా ఉన్నాయని ఈ ప్రభుత్వం కార్పొరేట్ల కోసమే పని చేస్తుంది తప్ప సామాన్య రైతు కోసం పనిచేయడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె గురవయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షులు ఎన్. కె.కాలేషా, మాణిక్యాలరావు, ఏఐకేఎస్ రాష్ట్ర నాయకులు డి.రంగనాథ్, సిపిఎం నాయకులు ఎస్. సూర్యకుమార్,తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ మృతికి సీపీఐ సంతాపం

విశాలాంధ్ర-టి.నరసాపురం: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్య మంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సిపిఐ ఏలూరు జిల్లా కౌన్సిల్ సభ్యుడు టీవీఎస్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన జ్యోతిబసు మృతి చెందిన అనంతరం సిపిఎం సీనియర్ నాయకులు బుద్ధదేవ్ భట్టా చార్య ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి విశేష సేవలు అందించారన్నారు. ఆయన మృతికి సిపిఐ మండల నాయకులు షేక్ జాకీర్ హుస్సేన్, ఏఐటియుసి చింతలపూడి ఏరియా ఉపాధ్యక్షుడు కొండముచ్చు శ్రీనివాస రావు మక్కినవారిగూడెం హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మల్లుల సత్యనారాయణ, సతీష్, సుబ్బారావు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఉంగుటూరు ఎంఈఓగా భాస్కర్

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండల విద్యాశాఖాధికారి 2 గా భాస్కర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

ఇక్కడ పనిచేసిన ఎంఈఓ -2 పదవి విరమణ చేయటం పాఠకులకు తెలిసిందే. కాకినాడ ఆర్జేడీ వారి ఉత్తర్వులు అనుసరించి నూతన ఎంఈఓ 2 భాస్కర్, ఎంఈఓ 1,నిమ్మగడ్డ రవీంద్ర భారతి సమక్షంలో బాధ్యతలు శుక్రవారం స్వీకరిం చారు. రిటైర్డ్ ఎం.ఈ.ఓ. కె.శ్రీనివాసరావు, మండల విద్యా కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

భార్యను చంపిన భర్త

విశాలాంధ్ర - కలిదిండి: భార్య తలపై రాయితో కొట్టి భర్త చంపినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం మండలంలోని సానా రుద్రవరం గ్రామంలో నివాసం ఉంటున్న పుప్పాల .అనంతలక్ష్మి (33) తెల్లవారుజామున నిద్ర లేచి

బయటకు రాగా భర్త రాంబాబు రాయితో తల వెనక భాగంలో బలంగా కొట్టడంతో క్రింద పడిపోయింది. పడిపోయిన ఆమెను దగ్గర్లో ఉన్న చెరువులో పడవేశాడు. ఉదయం తల్లిదండ్రులకు తెలుపగా వారు చుట్టుపక్కల వారి సాయంతో చెరువులో మృతి చెంది ఉన్న అనంతలక్ష్మిని ఒడ్డుకు తీసుకువచ్చినట్లు తెలిపారు. అనంతలక్ష్మి తల్లి శివ ఆదిలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు పై కైకలూరు రూరల్ ఎస్సై రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి కుమారుడు, కుమార్తె కలరు. కైక లూరు సిఐ కృష్ణ కుమార్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు.

పార్టీలకు అతీతంగా స్కూల్ మానిటరింగ్ కమిటీ ఎన్నికలు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పి గన్నవరం : రాజకీయ పార్టీలకు అతీతంగా స్కూల్ మానిటరింగ్ కమిటీ ఎన్నికలు జరిగాయని పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. పి గన్నవరంలోని క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ మానిటరింగ్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులుగా నియమితులైన వారు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు మాట్లాడుతూ నిరాతన్నధాత్రి డొక్కా సీతమ్మ నడయాడిన పి గన్నవరంలో, లంకల గన్నవరంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్ బాబు, నాయకులు మట్టపర్తి రామకృష్ణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు, వాసంశెట్టి కుమార్, సంసాని పెద్దిరాజు, జాలెం శ్రీనివాసరాజా, బోనం బాబు, మొల్లేటి శ్రీను, సాధనాల జెడి, చుట్టగుళ్ళ కిషోర్ పాల్గొన్నారు.

గిరిజనుల సంక్షేమమే ప్రభుత్వాల లక్ష్యం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : గిరిజన సంక్షేమమే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగలి అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పాండవుల పాలెం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదివాసి జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వల చేసి ముందుగా పాఠశాల ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు. గిరిజన సాంస్కృతిక నృత్యాలను ఆదివాసీలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసి చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించు కోవాలన్నారు. గిరిజన సమస్యలపై కలెక్టర్‌కు పలువురు వినతి పత్రాలు కూడా అందజేశారు. గిరిజన విద్యార్థులకు ఆటల పోటీలకు సంబంధించి కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ మా గిరిజన సబ్ ప్లాన్ గ్రామాలను రంపచోడవరం ఐటీడీఏ పరిధిలో విలీను చేయాలని కోరారు. అలాగే గిరిజన నాయకులను కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఏ విజయశాంతి, ఇన్చార్జి తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో డేవిడ్ రాజ్, ఎంఈఓ వి రాజబాబు, సిడిపిఓ ఆర్విఎస్ లక్ష్మి, సీఆర్పీ రాంజీ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు శ్యాం భాయ్, వార్డెన్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, గిరిజన నాయకులు రేసికట్ల సింహాచలం, విప్లవ కుమార్, గుమ్మడి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన మహిళా పోలీసులు

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావుని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేసిన జిల్లా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు మహిళా పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా ఎస్పీ మహిళా పోలీసులు యొక్క సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది అని జిల్లా ప్రెసిడెంట్ కొప్పిశెట్టి వెంకట ధనలక్ష్మి తెలియచేసారు, ఎస్పీని కలిసిన సభ్యులలో జనరల్ సెక్రెటరీ గుంటు నాగ సుశీల, అడిషనల్ జనరల్ సెక్రెటరీ టీ రాజేశ్వరి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ టీ ఝాన్సీ లక్ష్మి, జాయింట్ సెక్రెటరీ జి శ్రీకావ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సమనస పద్మ, రెడ్డి సువర్ణ లక్ష్మి, కె శైలజ, జె లక్ష్మీ తేజస్వి ఎస్‌కె గౌస్య పాల్గొన్నారు.

జాబ్ మేళాతో యువత భవితకు భరోసా

విశాలాంధ్ర - కొత్తపేట : జాబ్ మేళా అనగానే నిరుద్యోగులకు భవితకు భరోసా కావాలే కానీ వారి ఆశలపై నీళ్ళు చల్లేలా ఉండకూడదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యంలు పేర్కొన్నారు. స్థానిక శతాబ్ది డిగ్రీ కళాశాల, గ్లోసరీ సాఫ్టెక్ సంయుక్త ఆధ్వర్యంలో గ్లోసరీ సాఫ్టెక్ ద్వారా 14 సంస్థలతో (కంపెనీలు) ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ సభకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ జాబ్ మేళా నిర్వహించడం అభ్యర్థులను ఎంపిక చేసుకుని వారి పెర్ఫార్మెన్స్ బాగుండలేదనే అసంతృప్తితో ఒకటి రెండు నెలలకే తొలగించడం కాకుండా నైపుణ్యం కల్పించి ఉదోఓగ్య భాద్యత కల్పించాలన్నారు. ఎంపిక చేసుకునే ముందే అభ్యర్థులకు కంపెనీ నిబంధనలు తెలియజేయడంతో పాటు వారికి లాకింగ్ పీరియడ్ ఆరు నెలలు ఉండాలని సూచించారు. తగు శిక్షణ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తే జాబ్ మేళా నిర్వహణకు ఒక సార్ధకత ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. కొత్తపేట నియోజకవర్గంలో ప్రతి రెండు నెలలకి ఒకసారి ఇటువంటి జాబు మేళను నిర్వహించనునట్లు ఎమ్మెల్యే బండారు వెల్లడించారు. కొత్తపేటలో జూనియర్ కళాశాలను, డిగ్రీ కళాశాలలను దాదాపు 24 ఏళ్లుగా విజయవంతంగా నడిపిస్తున్న ఆర్ఎస్‌ను ఎమ్మెల్యే బండారు అభినందించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్, పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ వ్యాపార దృక్పథంతో కాకుండా 2001లో ఇంగ్లీష్ మీడియంలో తొలి జూనియర్ కళాశాలను కొత్తపేటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే 2005లో శతాబ్ది డిగ్రీ కళాశాలను స్థాపించడం జరిగిందన్నారు. త్వరలోనే సాఫ్ట్ స్కిల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ కట్టా నాగ మోహన్, కళాశాల పరిపాలనాధి కారి రెడ్డి సత్యనారాయణ, గ్లోసరీ సాఫ్టెక్ సీఈవో ఫౌండర్ సాధనాల విజయ్, హెచ్ఆర్ మేనేజర్ పుల్లూరి చంద్ర, గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరావు, ఉప సర్పంచ్ విళ్ళ మారుతీ ప్రసాద్, మాజీ జడ్పిటిసి సభ్యులు ధరణాల రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి కృషి : ఎమ్మెల్యే నల్లమిల్లి

విశాలాంధ్ర - అనపర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్వాక్రా మహిళల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తున్నాయన్నారు. కొంతమంది స్వార్ధ ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న నిధులను పక్కదోవ పట్టించి డ్వాక్రా మహి ళలకు అందకుండా చేయడం జరుగుతుం దని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం రామవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల డ్వాక్రా ఏపిఎం, సిసి, ముఖ్య నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ నియోజకవర్గం లోని కొన్ని గ్రామాల్లో ప్రభుత్వం అందిస్తున్న సహకారం పేరు చెప్పి కొంతమేర డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఈ సమావేశంలో నా దృష్టికి రావడం జరిగిందని సమగ్ర విచారణ జరిపి అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే, సహచరులు అనేక మందిపై అక్రమంగా కేసులు పెట్టి జైలు పాలు చేసి వారు తిన్న సొమ్ములకు వీరిని బలి చేయడం జరిగిం దని వాటిపై సమగ్ర విచారణ జరిపి అసలైన బాధ్యులపై చర్యలు తీసుకునే విధంగా సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారం మహిళలకు సక్రమంగా అందాలనే ఏకైక లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుం దని ఎమ్మెల్యే అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పడాల వెంకట రామారెడ్డి, ఆర్ నాగు, మహిళ నాయకులు మాజీ జడ్పీటీసీ కర్రి శేషారత్నం, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

వర్తకసంఘం కార్యాలయం ప్రారంభం

నియోజకవర్గ కేంద్రం అనపర్తి వర్తక సంఘం కళ్యాణ మండపం ఆవరణలో వర్తక సంఘం కమిటీ అధ్యక్ష కార్యాలయం, కాన్ఫరెన్స్ హాలును ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు కొవ్వూరి వెంకట రామారెడ్డి, మల్లిడి ఆదినారాయణ రెడ్డి, మల్లిడి కృష్ణారెడ్డి, కోస్తాంధ్ర రెడ్డి యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, సిరసపల్లి నాగేశ్వరరావు,కర్రి వెంకటరామారెడ్డి, ఓగిరెడ్డి రాధ, సత్తి వెంకట రామారెడ్డి, ప్రసాద్ రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

కీ॥శే॥ శ్రీ గాదెరాజు విజయరామరాజు (లేటు)

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.ఐ.పోలవరం మండలం
గాదెరాజుగారి మెరక,కొమరగిరి గ్రామ కాపురస్తులు గాదెరాజు విజయరామరాజు(లేటు)
కుమారుడు వెంకటరమణమూర్తి రాజు వ్రాయించి ఇచ్చిన ప్రకటన నా తండ్రి గాదెరాజు విజయరామరాజు
కొమరగిరి గ్రామంలో మా ఇంటి వద్ద ది 27-09-1993 సంవత్సరంలో మరణించారు
వీరి మరణం నమోదు కాలేదు ఏమైనా అభ్యంతరాలు వున్నయెడల పది రోజులలో తెలియపలచగలరు

కుమారుడు : గాదెరాజు వెంకటరమణమూర్తిరాజు : కోడలు : గాదెరాజు వరలక్ష్మి :
మనవడు : గాదెరాజు : విజయరామరాజు : భార్య : నందిని
కుమారుడు : గాదెరాజు అర్ణవవర్మ

ఇట్లు
గాదెరాజు వెంకటరమణమూర్తి డోర్ నెం -1-14 గాదెరాజుగారి మెరక,
రామాలయం కొమరగిరి,ఐ.పోలవరం మండలం
డా॥బి॥ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సెల్:9133316899

ప్రకటన

కీ॥శే॥ శ్రీ సూరయమ్మ (లేటు)

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.ఐ.పోలవరం మండలం
గాదెరాజుగారి మెరక,కొమరగిరి గ్రామ కాపురస్తులు గాదెరాజు సూరయమ్మ (లేటు)
కుమారుడు వెంకటరమణమూర్తి రాజు వ్రాయించి ఇచ్చిన ప్రకటన నా తల్లిగారు గాదెరాజు సూరయమ్మ
కొమరగిరి గ్రామంలో మా ఇంటి వద్ద ది 19-03-1990 సంవత్సరంలో మరణించారు
వీరి మరణం నమోదు కాలేదు ఏమైనా అభ్యంతరాలు వున్నయెడల పది రోజులలో తెలియపలచగలరు

కుమారుడు : గాదెరాజు వెంకటరమణమూర్తిరాజు : కోడలు : గాదెరాజు వరలక్ష్మి :
మనవడు : గాదెరాజు : విజయరామరాజు : భార్య : నందిని
కుమారుడు : గాదెరాజు అర్ణవవర్మ

ఇట్లు
గాదెరాజు వెంకటరమణమూర్తి డోర్ నెం -1-14 గాదెరాజుగారి మెరక,
రామాలయం కొమరగిరి,ఐ.పోలవరం మండలం
డా॥బి॥ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సెల్:9133316899

ఆదిత్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ప్రొ॥ శ్రీనివాస్

విశాలాంధ్ర - గండేపల్లి : కాకినాడ జిల్లా సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ ఎంబి శ్రీనివాస్‌ను నియమించినట్లు ఆదిత్య విద్యాసంస్థల అధినేత యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్. ప్రొ॥ఎంబి శ్రీనివాస్‌కు ఆదిత్య ప్రో ఛాన్సలర్ డా॥నల్లమిల్లి సతీష్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. యూనివర్సిటీ డిప్యూటీ ప్రొ. ఛాన్సలర్ డా ఎం శ్రీనివాసరెడ్డి, ప్రొ. వైస్ ఛాన్సలర్ డా ఎస్ రమాశ్రీ, రిజిస్ట్రార్ డా జి సురేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా దోలా సంజయ్, వివిధ విభాగాల డీన్‌లు విభాగాధిపతులు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రొఫెసర్, ఎంబి శ్రీనివాస్‌గా అధ్యాపక వృత్తిలో అడుగుపెట్టి బిట్స్ పిలాని, హైదరాబాద్ క్యాంపస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేసి ఆదిత్యకు రావడం జరిగింది. దేశవిదేశాలలో వివిధ విభాగాలలో వివిధ హోదాల్లో పనిచేసిన విశేష అనుభవం గడించారు. నేతృత్వంలో ఆదిత్య యూనివర్సిటీ విజ్ఞాన కాంతులు వెదజల్లుతూ మరింత అభివృద్ధి చెందాలని అభినందనలు తెలియజేశారు.

అమ్మవారికి ప్రత్యేక కుంకుమ అర్చనలు

విశాలాంధ్ర- దేవరపల్లి: దేవరపల్లి మండలం పల్లంట్లలో శుక్రవారం నాడు శ్రవణ మాసం శుక్రవారం శ్రీ విజయ కనకదుర్గ దేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఉదయం ఆలయం అర్చకులు మొక్కపాటి సురేష్ శర్మ శేఖర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా మహిళా భక్తులు పసుపుతో అమ్మవారికి అభిషేకాలు, ఆల్ ఇండియా విష్ణు సహస్రనామ ఫెడరేషన్ డైరెక్టర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ ఆగస్టు 31న శ్రీనివాస కళ్యాణ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొల్లం వెంకటేశ్వరరావు రేలంగి వెంకట్రావు స్థానిక మహిళా భక్తులు పాల్గొన్నారు.

100 రోజులో యాక్షన్ ప్లాన్ సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : కేంద్ర ప్రభుత్వం 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు సూచించారు. పట్టణంలో స్థానిక ఒకటో వార్డులో గృహ నిర్మాణ లబ్ధిదారులకు వార్డు కౌన్సిలర్ రాయుడు చిన్న ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 100 రోజుల యాక్షన్ ప్లాన్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే గృహ నిర్మాణ శాఖ ఎటువంటి సందేహాలు ఉన్న వెంటనే నివృత్తి చేసుకోవాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా గృహాలు నిర్మించుకునేవారు ఇప్పటినుండి వంద రోజుల్లో తమ గృహాలను నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. అలా చేసుకోలేని పక్షంలో ప్రభుత్వ నుంచి వచ్చే ఆర్థిక సహాయం నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సెక్రటరీ దుర్గాప్రసాద్ ఆర్‌పిలు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డ్స్‌కు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోండి : కలెక్టర్

విశాలాంధ్ర - అమలాపురం : సమగ్ర శిక్ష విద్యాశాఖ సంయుక్తంగా ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ 2024-25 కొరకు నామినేషన్లు వివిధ ప్రాజెక్టులు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఇన్‌స్పైర్ అవార్డ్స్ మనక్ 2024-25 కొరకు నామినేషన్లు పాఠశాల వారీగా ఐదు ప్రాజెక్ట్‌లను ప్రోత్సహించేందుకు వీలుగా గోడ పత్రికను శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల యాజ మాన్యాలు వారి స్థాయిలో ఐదు ప్రాజెక్టులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆయన సూచించారు. నమోదు కాబడిన ప్రాజెక్టులను ఇన్‌స్పైర్ మనక్ జాతీయ ఇన్నోవేషన్ ఫౌండేషన్ నిశితంగా పరిశీలించి కొన్ని ప్రాజెక్టులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తుందని ఆయన తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రాజెక్టుల నమోదును ప్రోత్సహించడానికి విస్తృతంగా ప్రచారం గావించాలని ఆయన ఆదేశించారు. కొత్త ఆలోచనలకు తగినట్లుగా ప్రాజెక్టులను ఎంపిక చేయాలని ఇంటర్నెట్ ద్వారా డౌన్లోడ్ చేసిన ప్రాజెక్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంపిక చేయరాదన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని వచ్చేలా అత్యధిక ప్రాజెక్టులను ఎంపిక చేయాలని సూచించారు. కాలం చెల్లిన ప్రాజెక్టులను గతంలో ప్రదర్శించిన ప్రాజెక్టులను ఎంపిక చేయరాదని కొత్త ఆలోచనలకు పదును పెట్టాలని సూచించారు. ప్రతి రెండు వారాలకు పాఠశాల స్థాయిలో ప్రాజెక్టుల పై తాను, జిల్లా విద్యాశాఖ అధికారి సమీక్షించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఎం కమల కుమారి, ఉప విద్యాశాఖ అధికారి సూర్యప్రకాష్, జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం, సైన్స్ ప్రాజెక్ట్ అధికారి కదలి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుపై 11న న్యాయపోరాటం

విశాలాంధ్ర - అమలాపురం : ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 11 న అమలాపురం గడియారస్తంభం సెంటర్‌లో నిర్వహించే మాలల భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ జాతీయ మాలమహానాడు అధ్యక్షులు పండు అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక దాబా గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాలలపై పగబట్టిన చంద్రబాబు, మోదీ సహకారంతో మాల, మాదిగల మధ్య విభేదాలు సృష్టికి వర్గీకరణ చిచ్చు రేపరని విమర్శించారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు జగడం సత్యనారాయణ మాట్లాడుతూ వర్గీకరణ చేయడానికి మోదీ వ్యవస్థను మెనేజ్ చేశారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ఈ నెల 11న ఆదివారం జరిగే మాలమహానాడు భారీ ధర్నాను విజయవంతం చేయాలని జగడం సత్యనారాయణ పిలుపునిచ్చారు. అన్నదమ్ములుగా ఉన్న మాల, మాదిగలను విడదయటం సరికాదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ ఉద్యమం మొదటి అడుగు మాత్రమేనని కోనసీమ జిల్లాలో ఉన్న నలుమూలల నుంచి అధిక సంఖ్యలో దళితులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు. ఎంఏ కె భీమారావు, పి పరశురాముడు, నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీనివాసరావు, ఉండ్రు బాబ్జీ, సాధనాల శ్రీనివాస్, చీకురుమెల్లి కిరణ్ కుమార్, సాపే బాలరవి, ములపర్తి సత్యనారాయణ, కుంచే బాబులు, గిడ్ల వెంకటేశ్వరరావు, బొంతు రమణ, సీహెచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సర్పంచులకు శిక్షణ :ఎంపీడీవో

విశాలాంధ్ర - అమలాపురం, అల్లవరం : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లవరం మండలంలోని 21 గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు ఆగస్టు 12 నుండి 14 వరకు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 9 నుండి సాయంత్రం 6 గం. వరకు 15వ ఆర్థిక సంఘం నిధులు వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, రికార్డ్స్ నిర్వహణ వంటి అంశాల పై రిసోర్స్ పర్సన్‌లు శిక్షణ ఇస్తారు. ఈ శిక్షణా కార్యక్రమం సర్పంచులు అందరూ విధిగా 3 రోజులూ హాజరు అయ్యేలా చూడాలని కార్యదర్శులను ఎంపిడిఓ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏఓ బి లక్ష్మణ రావు, కార్యదర్శులు రాజ్ మోహన్, సత్యనారాయణ, శ్రీనివాస్, రామచంద్రమూర్తి, డిజిటల్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

నులి పురుగు నివారణ మాత్రల పంపిణీ

విశాలాంధ్ర - యానాం : యానాం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నులిపురుగు నివారణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు హాస్పటల్ ప్రాంగణంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి హాస్పిటల్ డిడి రవిశంకర్లు ఆధ్వర్యంలో మాత్రలు ఇవ్వడం జరిగింది. తదుపరి యానాం నియోజకవర్గంలోని గల అన్ని పాఠశాలల్లో ఈ నులుపురుగు నివారణకు సంబంధించి ఆయా పాఠశాలల్లో నులిపురుగు నివారణ టాబ్లెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మరియు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహార బిస్కెట్ 'సూపర్ ఎగ్ అండ్ మిల్క్' బిస్కెట్ విడుదల

రాజమండ్రి : పోషకాహారాన్ని అందించడంలో తమ సహకారాన్ని నొక్కి చెబుతూ, పాలు, గుడ్లను పిల్లలకు మరింత ఆకర్షణీయంగా చేయడంలో ఐటిసి సన్ ఫీస్ట్ సూపర్ ఎగ్ మిల్క్ బిస్కెట్ ను విడుదల చేసింది. దీనిలోని సవాళ్ల పై ఐటిసి సన్ ఫిస్ట్ వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వ్యక్తులతో కూడిన పెద్ద చర్చా కార్యక్రమం నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ (నెక్) చైర్మన్ మదన్ మోహన్ మైతీ, ఐడిఏ ఈస్ట్ జోన్ వైస్ చైర్మన్ డాక్టర్ దులాల్ చంద్ర సేన్, క్లినికల్ న్యూట్రిషనిస్ట్ లైఫ్ స్టైల్ కన్సల్టెంట్ డాక్టర్ అనన్య భౌమిక్, సెలబ్రిటీ మామ్ కొనినికా బెనర్జీ, నరిషింగ్ స్కూల్స్ సహ వ్యవస్థాపకులు సీఈఓ అర్చన సిన్హా పాల్గొన్నారు . పిల్లల అభివృద్ధి చెందుతున్న సంవత్సరాల్లో గుడ్డు పాలు రెండూ చాలా కీలకమని ప్యానెల్ లోని సభ్యులు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. విటమిన్లు ఎ, డి, ఇ, ఐరన్ మొదలైన అనేక ఇతర పోషకాలతో కూడిన ప్రోటీన్‌కు మూలం అని వెల్లడించారు. పాలు, గుడ్డు వినియోగం పిల్లలకు మరింత ఉత్తేజాన్ని అందించేలా వినూత్న మార్గాలను ప్యానెల్ చర్చించింది. ఈ పరిజ్ఞానం ఆధారంగా మరియు గుడ్డు పాల బిస్కెట్ పరంగా పరిశ్రమ అంతరాన్ని అర్థం చేసుకుంటూ, ఐటిసి సన్‌ఫీస్ట్ ఈరోజు తమ తాజా ఉత్పత్తి ఆవిష్కరణ అయిన సన్‌ఫీస్ట్ సూపర్ ఎగ్ - మిల్క్ బిస్కెట్‌ను 'గుడ్‌నెస్ ఆఫ్ ప్రోటీన్'తో పరిచయం చేసింది. పిల్లలు పోషకాహారాన్ని పొందేలా ఐటిసి యొక్క ఉత్పత్తి అభివృద్ధి బృందం ఈ బిస్కెట్‌ను జాగ్రత్తగా రూపొందించింది. ఇంకా, "సూపర్ కాంబో, సూపర్ టేస్ట్" అనే ట్యాగ్‌లైన్, తమ వినియోగదారులకు 'గుడ్ ఫర్ యు ' ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఐటిసి ఫుడ్స్ యొక్క బిస్కెట్స్ కేక్స్ క్లస్టర్, సీఓఓ, అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా చెప్పారు. సన్‌ఫీస్ట్ ఎగ్ - మిల్క్ బిస్కెట్లు దక్షిణ తూర్పు భారతదేశం అంతటా రూ.5, రూ. 10, రూ.30. ధరల వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు.

ఎస్సై శివ నాగబాబు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా యువి శివ నాగబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో బొమ్మూరు, సీతానగరం, రాజానగరం, గోకవరం మండలాల్లో ఎస్సైగా పనిచేసినట్లు ఆయన తెలిపారు. వారికి గండేపల్లి ఏఎస్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

దేవరపల్లి ఎస్సై బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి ఎస్సైగా వి సుబ్రహ్మణ్యం బాధ్యతలు స్వీకరించారు. దేవరపల్లి పని చేసిన కే శ్రీహరిరావు బదిలీపై కొవ్వూరు రూరల్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. తాడేపల్లిగూడెంలో ట్రాఫిక్ ఎస్ఐగా పని చేస్తున్న సుబ్రహ్మణ్యం దేవరపల్లికి బదిలీ చేశారు.

12న జాబ్‌మేళా

విశాలాంధ్ర - కాకినాడ : 'వికాస' ఆధ్వర్యంలో ఈ నెల 12 సోమవారం 'వికాస' కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో హెచ్‌డిఎఫ్‌సి కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, సిఎంఆర్ టెక్స్టైల్స్ & జ్యూయలరీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్, కస్టమర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్, క్యాషియర్ అండ్ సెక్యూరిటీ, రాక్మెన్ ఇండస్ట్రీస్ లి॥ డెక్కన్, హెూండాయ్యాబీస్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ అండ్ బిటెక్ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.12,000 నుండి రూ.20,000 వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12న సోమవారం 'వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ' వద్ద ఉదయం 9 గం.లకు సర్టిఫికెట్స్ జిరాక్స్‌తో హాజరుకావలెను.వివరాలకు 7799376111,www.vikasajobs.com ను సంప్రదించగలరు.

తహసీల్దారుగా అచ్యుత కుమారి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర- పెరవలి : పెరవలి మండల తహసీల్దార్‌గా డి అచ్యుతకుమారి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లా నుంచి కుక్కునూరు మండలానికి వెళ్లిన ఆమె తిరిగి తమ సొంత జిల్లాకు జరిగిన బదిలీల్లో భాగంగా పెరవలి మండల తహసీల్దార్‌గా బదిలీపై వచ్చారు. నూతన తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన డి అచ్యుత్ కుమార్‌కి తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది వీఆర్వోలు వీఆర్ఏలు పుష్పగుచ్చం ఇచ్చి ఘన స్వాగతం పలికారు.

మహిళలపై అనుచితంగా వ్యవహరిస్తే చర్యలు

విశాలాంధ్ర- కొవ్వూరు : మహిళలపై అనుచితంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని కొవ్వూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి విశ్వం తెలిపారు. శుక్రవారం కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి విశ్వం బాధ్యతలను చేపట్టారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, మహిళా భద్రత, గంజాయి రవాణా విక్రయాలపై, దొంగత నాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని, ముఖ్యంగా మహిళలపై ఈవ్ టీజింగ్లకు ర్యాగింగ్‌లకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఆదివాసీలు కల్మషంలేని జీవితాలకు నిలువెత్తు సాక్షాలు

విశాలాంధ్ర - గోపాలపురం : నిష్కల్మషమైన జీవితాలకు ఆదివాసీలు నిలువెత్తు నిదర్శనాలని ప్రధానోపాధ్యాయులు మణికుమార్ శర్మ అన్నారు. శుక్రవారం.మండలం లోని గోపవరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు మల్లికార్జున రావును ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు శాలువాలతో పూదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు ఫణి కుమార్ శర్మ మాట్లాడుతూ ఆదివాసీలు సమిష్టి జీవన పద్ధతులు, పరస్పర సహకారం, నిష్కల్మషమైన జీవితాలకు సాక్ష్యాలు ఆదివాసీలని, అడవినే నమ్ముకుని జీవించే నిష్కల్మష హృదయులైన ఆదివాసీ గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆదివాసీలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. జల్ జంగిల్ జమీన్, మావ నాటే

మావ రాజ్ నినాదాలను విధానాలుగా మలచి అమలు చేస్తున్న పలు పథకాలు ఆదివాసీల జీవితాల్లో గుణాత్మక మార్పుకు దోహదం చేస్తున్నాయి అన్నారు. నేటి కాలంలో ఎందరో ఆదివాసీలు రాజకీయ విద్య, వైద్య, వైజ్ఞానిక రక్షణ రంగాలలో ఉన్నత పదవులను అధిరోహిస్తున్నారని, అన్ని రంగాలలో ముందుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర రావు, ఇమామ్, స్వప్న, సంధ్య, ఆశాజ్యోతి, సిఆర్పి కొయ్యా నాగరాజు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందువులకు భద్రత కల్పించాలి

విశాలాంధ్ర - పిఠాపురం : పొరుగున ఉన్న బంగ్లాదేశ్ హింస, అరాచకాలతో అట్టుడుకుతోందని విశ్వ హిందూ పరిషత్ ఆందోళన వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువుల పరిస్థితి దయనీయంగా మారిందని, బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పట్టుకొని కాలం వెళ్ళదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. శుక్రవారం మధ్యాహ్నం పిఠాపురం బంగారమ్మ రావి చెట్టు సెంటర్ వద్ద విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వెంకటేశ్వరరావు, బిజెపి గండి కొండలరావు, దాట్ల సూర్య నారాయణ రాజు, విలేకరులతో మాట్లాడారు. బంగ్లాదేశ్ ప్రజల చేత ఎన్నికైన ప్రధానమంత్రి షేక్ హసీనా రాజీనామా చేసి, దేశం విడిచిపెట్టిన తరువాత, అరాచకవాద శక్తులు ఆధిపత్యం చలాయిస్తున్నాయని విమర్శించారు. శాంతిభద్రతలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని, అస్తవ్యస్తమైన ఈ పరిస్థితిలో అతివాద జిహాదీ శక్తులు అక్కడి మైనారిటీ వర్గమైన హిందూ సమాజంపై పెద్ద ఎత్తున విరుచుకు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట పరిస్థితిని సద్వినియోగం చేసుకుని, జిహాదీలు సరిహద్దు దాటి భారత్‌లో చొరబడేందుకు పెద్దఎత్తున ప్రయత్నం చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణమాచార్యులు, సురేంద్ర దత్త, కోటేశ్వరరావు, శ్యామ్, కొండేపూడి శివ, సత్తిబాబు, ఈశ్వరరావు, రమణ, మహిళా శక్తి మాతృమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో 15 మంది చేరిక

విశాలాంధ్ర - తాళ్ళపూడి : మండలం లోని తాడిపూడి గ్రామంలో కొవ్వూరు జనసేన ఇంచార్జి టి.వి.రామారావు సమక్షంలో వైసీపీకి చెందిన కొలుకుల పెద్ద అబ్బులు, తనతో పాటు 15 మంది తో జనసేన పార్టీలో చేరారు. గ్రామానికి వచ్చిన టి.వి.ఆర్ కి జనసైనికులు స్వాగతం పలికారు. ప్రతి గ్రామంలోను సభ్యత్వాలను పెంచటం ద్వారా పార్టీ ని బలోపేతం చేయాలని టివిఆర్ కోరారు. గర్రె ఈశ్వరుడు, కరిబండి అప్పన్న, కుడిదాల వెంకటేశ్వర్లు, గర్రె సత్య నారాయణ, గర్రె అబ్బాయిరాజు, పదాల విష్ణు, నారాయణ రావు, మడిచర్ల శ్రీను, తదితర 15 మంది జనసేన పార్టీ కండువాలు వేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆటపాకల శేఖర్, గొంతి వెంకట రమేష్, వీరిశెట్టి పోసియ్య దొర, కొలుకుల సీతారామయ్య, మండలం లోని పలువురు జనసైనికులు చెవ్వురి బంగారాజు, రాము, సంఘటి రాము, పూలపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

పొలం గట్లపై బంతి, మిరప పంటలు ఉత్తమం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పొలం గట్లపై ఎర పంటలుగా బంతి, మిరప పంటలు శ్రేయస్కరం అని జిల్లా వనరుల కేంద్రం డిడి శ్రీహరి అన్నారు. మండలంలోని సిరిపురం శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో 3వ వారం పొలంబడి కార్యక్రమంను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వనరుల కేంద్రం డిడి శ్రీహరి పాల్గొని మాట్లాడారు. పొలం గట్ల పై బంతి, మిరప వంటి ఎర పంటలు వేయడం ద్వారా పురుగులు ప్రధాన పంటలకి కాకుండా ఈ ఎర పంటలకి ఆకర్షితమై వాటి గుడ్లు ఎర పంటలపై పెడతాయని, దీని ద్వారా ప్రధాన పంటపై పురుగులు ఉధృతి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎఫ్‌టిసి సంజీవ్, మండల వ్యవసాయాధికారి బి జ్యోతి వ్యవసాయ మరియు ఉద్యాన సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గ్రౌండ్ లెవెల్ చేయాలి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్లపూడి మండలంలో కురిసిన భారీ వర్షానికి పలు లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఈ నేపథ్యంలో పోచవరం గ్రామంలోని మండల పరిషత్ స్కూల్ ఆవరణ పూర్తిగా నీటితో నిండిపోయింది. రోడ్డు కన్నా స్కూలు పల్లంగా ఉండడం వల్ల స్కూల్ ప్రాంగణంలోని నీరు బయటకు రావడం లేదని స్కూల్‌లో లెవెలింగ్ చేయించాల్సిన అవసరం ఉందని ఉపాధ్యాయులు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రామలక్ష్మి, వైస్ ఎంపీపీ రత్నకుమారి దృష్టికి ఉపాధ్యాయులు తీసుకువచ్చారు. అదే విధంగా ఎంపీడీఓ టి.ఎం.బి. రమణ, ఎంపీపీ జొన్నకుటి పోసిరాజు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. త్వరలో సర్పంచ్ మరియు ఎంఎల్‌ఏ ముప్పిడి వెంకటేశ్వరరావుల దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పరిష్కరిస్తామని ఎంపీపీ పోసి రాజు తెలిపారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

రైతులు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం మల్లేపల్లి, తాళ్ళూరు మరియు సూరంపాలెం గ్రామాల్లో మండలం వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి ఈ-పంట నమోదు పై క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులందరూ విధిగా సెప్టెంబర్ 10లోపు పంట నమోదు చేసుకోవడం ద్వారా ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలను పొందవచ్చని తెలిపారు. వరి పంటలో అక్కడక్కడా జింక్ లోపం గమనించడం జరిగింది అని దీని నివారణకు గాను అరకిలో యూరియాకి 2 గ్రాములు చిలేటడ్ (12.5%) జింక్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా జింక్ లోపం నివారించవచ్చును. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు కనకయ్య, సాయికిరణ్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు విరాళం

విశాలాంధ్ర - ఐ పోలవరం : నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న మురమళ్ల శ్రీ వీరేశ్వర స్వామి నిత్యాన్నదాన ట్రస్ట్‌కి భక్తుడు శుక్రవారం విరాళం అందించారు. ఒంగోలు గ్రామానికి చెందిన బెజవాడ దేవిత్ శాశ్వత అన్నదాన పథకానికి రూ.10000 లు విరాళం ఆలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలను, ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ అభినందించారు. తొలుత వీరికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సుబ్బారావు ప్రత్యేక దర్శనం అందించి స్వామి వారి శేషవస్త్రం, చిత్రపటం, ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి మాట్లాడుతూ శ్రీవీరేశ్వర అన్నదాన ట్రస్ట్‌కి ఆదాయ పన్ను మినహాయింపు 80జి ఉందన్నారు. నిత్య, మాస, వార్షిక, అన్నదాన విరాళాలు కొరకు aptemples.ap.gov.in , www.sriveereswqraswamytemple.com సంప్రదించాలని భక్తులు అన్నదాన విరాళాలలో పాల్గొని ప్రోత్సహించాలని సూచించారు.

కొండబాబు జన్మదిన వేడుక

విశాలాంధ్ర - జగ్గంపేట : స్థానిక ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు, రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం అధికారి ప్రతినిధి కొత్త కొండబాబు పుట్టినరోజు వేడుకలను శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ హాజరై కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్‌వీఎస్ అప్పలరాజు మారిశెట్టి భద్రం, వేములకొండ జోగారావు, దేగల సత్తిబాబు, మండపాక అప్పన్న దొర, మారిశెట్టి రాధా, ఎండి కాజా, సాంబత్తుల చంద్రశేఖర్, తుమ్మల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాలకు రక్షణ లేదు

విశాలాంధ్ర - జగ్గంపేట : రాష్ట్రంలో అంబేద్కర్ విగ్రహాలను రక్షణ కరువైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జోనల్ ఇంచార్జీ గుల్లా ఏడుకొండలు ఆరోపించారు. జగ్గంపేట అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం వైసీపీ నేతలతో కలిసి దళిత సంఘాల నాయకులు నిరసన చేశారు. తొలుతగా అంబేద్కర్ కాలనీ వద్ద ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేత జాన్ వెస్లీ బీఎస్పి జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జ్ జుత్తుక నాగేశ్వరరావు, గుడాల శాంతి ప్రసాద్, బోడ విజయ్ కుమార్, వడ్లపాటి జయబాబు, వీధి శ్రీను, వల్లూరి సత్యానందం, సిబాస్టియన్ రాజు, సాజె నరేంద్ర పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం పై నిరసన

విశాలాంధ్ర - కరప : అమరావతిలో స్మృతి వనంలో నిర్మించిన అంబేద్కర్ శిలా విగ్రహ శిలాఫలకాన్ని ధ్వంసం చేయడంపై కరప మండలం కరప గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అంబేద్కర్ యువజన సేవా సంఘం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింత ఈశ్వరరావు, పింకే సత్తిబాబు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కూటమి ప్రభుత్వ అరాచకాలు పెరిగిపోతున్నాయి :గొల్లపల్లి

విశాలాంధ్ర - రాజోలు : కూటమి ప్రభుత్వ అరాచకాలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయని రాజోలు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఈనెల 8న విజయవాడ నడి ఒడ్డున ఉన్న అంబేద్కర్

సామాజిక న్యాయ మహా శిల్పంపై అల్లరి మూకలు చేరి శిలాఫలకం, విద్యుత్ దీపాలు ధ్వంసం చేసినందుకు నిరసనగా శుక్రవారం తాటిపాక సెంటర్లో గొల్లపల్లి ఆధ్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. గొల్లపల్లి సూర్యారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొల్లపల్లి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పెద్దదైన 125 అడుగులు అంబేద్కర్ విగ్రహాన్ని, అంబేద్కర్ స్మృతి వనాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి విజయవాడ నడిఒడ్డున ఏర్పాటు చేసి అందుకు చిహ్నంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని అధికార పార్టీ ప్రోద్బలంతోనే ధ్వంసం చేశారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మట్టా శైలజ, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుబ్బల రోజా రమణి, సోంపల్లి సర్పంచ్ కట్టా శ్రీనివాస్, కోటిపల్లి ఎస్తేర్ రాణి, గుబ్బల నారాయణ రావు, లిఖితపూడి బుజ్జి, తాడి సహదేవ్, కె శ్రీనివాస్, బత్తుల శ్రీనివాస్, అడబాల విజయ్, బొమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహేష్ బాబు ఫ్యాన్స్ సందడి

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రిన్స్ మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఫ్యాన్స్ జగ్గంపేటలో సందడి చేశారు. ఉత్సాహంగా అభిమానులు బాణా సంచాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు.

మరిడమ్మకు బంగారు, వెండి పుష్పాలతో పూజలు

విశాలాంధ్ర - పెద్దాపురం : కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుగా పేరొందిన పెద్దాపురం మరిడమ్మ అమ్మవారికి ప్రీతికరమైన శుక్రవారం బంగారు, వెండి పుష్పాలతో పాటు పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్‌వి రామ్మోహనరావుల ఆధ్వర్యంలో అమ్మవారి ప్రత్యేక అభిషేకాలు, ఛండీ హోమంతో పాటు బంగారు పుష్పాలతో పూజలు నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులతోనే అభివృద్ధి : కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: గిరిజనులు ఉన్నత చదువులతో అభివృద్ధి చెంది జీవన ప్రమాణాలు మెరుగు పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట కాన్ఫరెన్స్ హాలులో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసుల దినోత్సవంలో కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గిరిజన కుటుంబాలు వారి పిల్లలను ఉన్నత చదువులను చదివించాలన్నారు. చదువు ద్వారానే ఆర్థిక అభివృద్ధి సాధించగలమని,వెనుకబాటు తనం పోయి సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. వారు అభివృద్ధి చెందడంతో ఆయా కుటుంబాల జీవన ప్రమాణాలు కూడా మెరుగవుతాయన్నారు. గిరిజన ప్రాంతంలో నేను ఉద్యోగం చేశానని, వారి జీవనశైలి, స్థితిగతులపై పూర్తి అవగాహన ఉందని ఈ సందర్భంగా తెలిపారు. మన జిల్లాలో నివసిస్తున్న ఎరుకుల, యానాది, చెంచులు కుటుంబాలపై పూర్తి దృష్టి సారించడం జరిగిందని, ఇప్పటికే వారి కాలనీల్లో మౌలిక వసతులు మెరుగుదలకు, ఇళ్లు మంజూరుకు, ఆధార్ కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. సమావేశంలో పలువురు గిరిజన నాయకులు మాట్లాడుతూ యానాదుల కులమునకు చెందినవారు అవగాహన లేక చదువుపై శ్రద్ధ చూపటం లేదని, వారికి ఆధార్ కార్డులు కూడా లేవని ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆధార్ కార్డులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం నుంచి చదువుకు సంబంధించిన రాయితీలు కోల్పోతున్నారన్నారు.అధికారులు ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్‌ని కోరారు. జీలుగుమిల్లి, పోలవరం, బుట్టాయిగూడెం ఐటిడిఎ పరిధిలో ఉన్న మండలాల వారినే ఎస్టీలుగా గుర్తించి పరిగణలోకి తీసుకుంటున్నారన్నారు. మన జిల్లాలోని మైదాన ప్రాంతం గిరిజనులకి ఎటువంటి ప్రభుత్వ రాయితీలు, పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని ఏజెన్సీ ప్రాంతాల గిరిజనులులాగే మాకు కూడా ప్రభుత్వం నుండి పొందే అన్నీ అవకాశాలను కల్పించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆధార్ కార్డులకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల 23న నర్సాపురం వైన్ కళాశాల నందు ప్లేస్మెంట్ డ్రైవ్ కార్యక్రమమును నిర్వహిస్తున్నామని తద్వారా మంచి కంపెనీలో ఉద్యోగ అవకాశములను పొందవచ్చన్నారు. సెప్టెంబర్ నెలలో గిరిజన సంఘాల నాయకులతో సమావేశమై జిల్లాలో గిరిజనుల అభివృద్ధికి చేపట్టవలసిన చర్యలపై సమీక్షించడంతోపాటు, ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాలను, పిల్లల చదువులకు ప్రభుత్వం కల్పించే రాయితీల అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. జిల్లాలో ఎస్టీల అభివృద్ధికి దశలవారీగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె. ఉదయ భాస్కరరావు, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి డి.పుష్పరాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.శోభారాణి, బిసి సంక్షేమ శాఖ అధికారి జి వి ఆర్ కె ఎస్ ఎస్ గణపతి రావు, జిల్లా వైద్య శాఖ అధికారి డి.మహేశ్వరరావు,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి బి.పిచ్చియ్య, జిల్లా గిరిజన పరిరక్షణ హక్కుల అధ్యక్షులు కూతాడి శ్రీనివాసరావు, పశ్చిమగోదావరి జిల్లా గిరిజన విభాగం నియోజకవర్గాల అధ్యక్షులు సాలా మల్లేశ్వరరావు, కూతాడి నాగేశ్వరరావు, మానుపాటి సత్తిబాబు,బండి తాతాజీ, సాలా నరసయ్య, యానాదుల సంఘం అధ్యక్షులు తోట రంగయ్య, తోట కాటంరాజు, తదితరులు పాల్గొన్నారు.

నీట మునిగిన వరి పొలాలు

విశాలాంధ్ర - కరప : కరప మండలం పెద్దాపురప్పాడు గ్రామంలో డ్రైనేజీలు గుర్రపు డెక్కతో మూసుకుపోయాయని ఇటీవల కాలంలో కురిసిన వర్షాలకు పంట పొలాలు నీట మునిగి నాట్లు పూర్తిగా చచ్చుబడిపోయాయని రైతులు నల్ల బాలాజీ, అప్పారావు ఆవేదన చెందుతున్నారు. నారుమళ్లు పోసిన నాటి నుంచి నేటి వరకు వర్షాలు కురవడం వలన పొలాలు నీటి మునిగిపోతున్నాయని మొదటిసారి వరి కుళ్ళిపోగా మరోసారి నారు కొనుక్కొచ్చి నాట్లు వేయడం జరిగిందని ఇది కూడా నీట మునిగి చనిపోయే పరిస్థితి వచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సార్వ పంట రైతుకు దక్కే పరిస్థితి లేదని పెట్టిన పెట్టుబడి నష్టపోవడమే జరుగుతుందన్నారు. ప్రభుత్వం అన్ని విధాల రైతులను ఆదుకోవా లని పంట నష్టం పరిహారాలు అందించాలని రైతులను కోరుతున్నారు. క్రాఫ్ ఇన్సూరెన్స్ అందేలా ప్రభుత్వం చొరవ చూపాలని అన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర-తణుకు : పనికి తగ్గ వేతనం అందించాల్సిన ప్రభుత్వం తమను పట్టించుకోవడంలేదని మున్సిపల్ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించి, మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు, మున్సిపల్ ఒప్పంద కార్మికుల సంఘం తణుకు శాఖ అధ్యక్షులు బొద్దాని నాగరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పిలుపులో భాగంగా క్విట్ ఇండియా ఉద్యమ రోజును పురస్కరించుకొని మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కమిషనర్‌కి అందజేయడం జరిగిందన్నారు. కనీస వేతనం రూ. 26000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందజేయాలని, కార్మికులకు అవసరమైన పనిముట్లు అందజేసి పని భారం తగ్గించాలన్నారు. పనికి తగ్గట్టుగా కార్మికుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మందుల ముత్యయ్య, నాయకులు కె. రమేష్, బోడపాటి నారాయణరావు, కే రమణ, ఆరుగొల్లు రమేష్,బంగారు లక్ష్మి, అర్జీ శివ పార్వతి, చిర్రా వాణి రాజు, గెద్దాడ అన్నపూర్ణ, ఉండ్రాజవరపు శ్రీరాములు, అర్జీ శివ, మర్లపూడి బర్నా, గూడెల వసంత, కొమ్మోజుల రవికుమార్, బండి మణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె కాకినాడ ప్రాంగణంలో శుక్రవారం సెనేట్ హాలులో ఎస్సీ, ఎస్టీ లైజన్ సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ ఎం శ్రీనివాస్, అతిథులుగా రెక్టార్ ప్రొ కెవి రమణ, ఓఎస్‌డి ప్రొ డి కోటేశ్వరరావులు పాల్గొన్నారు. కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఎస్సీ, ఎస్టీ సెల్ లైజన్ ఆఫీసర్ ఎం కుమారస్వామి అధ్యక్షత వహించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ కెవిఎస్‌జి మురళీకృష్ణ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని రెండు గిరిజన గ్రామాలను యూనివర్సిటీ తరపున దత్తత తీసుకుని అక్కడి పిల్లలను, పెద్దలను అక్షరాస్యులుగా తీరిదిద్దేందుకు తగిన చర్యలు చేపడుతున్నామన్నారు. ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌లలో పర్యావరణ శాస్త్రం ఉందని, ఈ సబ్జెక్ట్‌లో భాగంగా విద్యార్థులు గిరిజన ప్రాంతాలలో క్షేత్ర సందర్శనకు వెళ్లి అక్కడి పిల్లలతో మమేకం కావాలన్నారు. విద్యార్థిగా మీ జ్ఞానాన్ని తర్వాత తరానికి అందించినపుడే మీరు విద్యావంతులవుతారన్నారు. గౌరవ అతిథి ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ నాగరిక ప్రపంచానికి దూరంగా కొండకోనల్లో జీవనం సాగించే ఆదివాసులు ప్రపంచవ్యాప్తంగా ఎందరో ఉన్నారన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముందుగా క్యాంపస్‌లోని డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసీ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ కెవి రమణ, ఓఎస్‌డి ప్రొ డి కోటేశ్వరరావు, డైరెక్టర్లు ప్రొ బి బాలకృష్ణ, ప్రొ ఏఎం ప్రసాద్, ప్రొ బిటి కృష్ణ, ప్రొ ఏ స్వర్ణకుమారి, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ ప్రొ యువి రత్నకుమారి, అధ్యాపకులు, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులను ప్రభుత్వం ఆదుకుంటుంది : ఎమ్మెల్యే చిన రాజప్ప

విశాలాంధ్ర - పెద్దాపురం : విభిన్న ప్రతిభావంతులైన ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప అన్నారు. స్థానిక మున్సిపల్ సెంటర్ అంబేద్కర్ భవన్లో శుక్రవారం విభిన్న ప్రతిభావంతులకు అవసరమైన ఉపకరణాల నమోదు కార్యక్రమం విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పాటంశెట్టి నారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన రాజప్ప మాట్లాడుతూ విభిన్న ప్రతిభాంతులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఆయా అవసరాలను బట్టి ఉపకరణాలు మంజూరు చెయ్యడం జరుగుతుందన్నారు. దివ్యాంగులైన ప్రతీ ఒక్కరికి అర్హతను బట్టి ఆయా పరికరాలను త్వరలోనే అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే రాజప్ప అన్నారు. ఏడి నారాయణమూర్తి మాట్లాడుతూ పెద్దాపురం మండలానికి సంబంధించి సుమారు 400 మంది దివ్యాంగులు ఉపకరాలు నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారన్నారు. బ్యాటరీ ఛార్జింగ్ సైకిళ్లు, మూడు చక్రాల సైకిళ్లు, వీల్ చైర్స్, చంక కర్రలు, శ్రవణ యంత్రములు, కృత్రిమ యంత్రములు, వాకింగ్ స్టిక్స్ తదితర ఉపకరములకు సుమారు 197 మంది ఎంపికయ్యారు. మండల పరిధిలో 57 మందికి ఉచిత ఆర్టీసీ బస్సు పాస్లు అందజేసినట్లు ఏడి నారాయణమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎంపీడీఓ ఉషారాణి, మున్సిపల్ కమిషనర్ పద్మావతి పాల్గొన్నారు.